స్కెచ్:

అపగ్రహాలు

తూమాటి దొణప్ప

ద్దిరెడ్డి గూ ఊళ్లో మోతుబరి ఏడ్డై ఎకరాల మాగాణీ, నూట ఎకరాల తుమ్మ, మామిడి చింత తనాంతం లూ, జతోటలూ, లంకంత యిల్లూ, జుగోపురం పట్నంలో కట్టించిన ద్ద భవనాలూ, చేతనిండా కావలసి నంత బలగం, పనిబడిందంటే పొదాల కాడ పనిమంది ప్రత్యేకం ఊళ్ళో వాళ్ళకి అప్పు సప్పు లిచ్చి, విత్తంతో పాటు పెత్తనం సంపాదించి పేరుమోసిన తుదురు రెడ్డిగారిది ఒక్కమాటలో చెప్పవలసినంటే, ఆయన ఒక పిల్లజమీందారు ప్రభుభక్తి మూటకంగా పైకి కచ్చి కూచున్న ప్రముఖులలో తాయన పది ప్రధానస్థాన మనటం కాచి వడబోసిన సత్యం మొన్న మగిసిపోయిన సంగ్రహ రోజుల్లో ఎరని ఏగానీ వార్ ఫండు కింద యిస్తే ముహాప్రసాదంగా ప్రభుత్వం భావించే సుబుయంలో, తాయన మా జిల్లా అంతా చెడతిరిగి, పొంత పలుకుబడీ, సర్కారు సహాయాన్నీ, ఉపయోగించి ఇక్షులు కొలది యుద్ధనిధిని నయానా భయానా వరూలు చేసి, అందులో స్వయానికీ - అంటే తన మోటార్ కాయ కంట్రోలు పెట్రోలు ఖర్చులకు కొంత మిగుల్చుకుని, ఆపత్కాలంలో ప్రభుత్వాన్ని భగవంతునివలె ఆదుకున్న అఖండుడు రెడ్డిగారు.

శ్రీవారు చేసిన ఆ పారమైన, అనిర్వాచ్యమైన యీ సేవకే మహ. గవర్నరుగారు ఎంతో సంతసించి సతీసుతహిత సైతంగా మావూరికి విచ్చేసి రెడ్డిగారి యింట్లో మకాంపెట్టి మా గ్రామాన్ని పావనం చేశారు. వీటన్నింటికీ పురస్కరించుకొని రాజుగారి జన్మనోత్సవ సందర్భంలో శ్రీవాణికగవర్నరుగారు 'రావుబహద్దరు' బిరుదాన్ని ప్రసాదించినట్లు ప్రకటించే సరికి - కాని వాళ్ళు చెప్పలు కొరుక్కున్నా - ఊళ్లోవాళ్లు సభలు జరిపి తమ సంతోషాన్ని వెల్లడించినారు జిల్లాలోని పత్రికలన్నీ - ఒకటో ఆరో ఉలిపికట్టె పత్రికలు తప్ప - శ్రీవారి సత్కార్యాల తాలూకు చిత్రాలతో సహా తాటికాయలంతేసి అక్షరాల్లో వివరాలన్నీ ప్రచురించి ఆయనపట్ల తమకుగల గౌరవాభిమానాలను ప్రకటించుకొన్నాయి ఆయనంటే గిట్టని మావూరి యువకబృందం 'వార్ ఫండు క్వాలిటీ' 'హీజ్మాస్టర్స్ వాయిస్' - అని వేలు చూపెట్టి వీధుల్లో నానా అల్లరీ చేసినా ఆయన ఘనతకు లోటే మీ లేదు అసలు ఆయన జన్మ అల్లాటిది,

కీర్తి ప్రతిష్టలనే వాటిని మెల్లిగా జేబులో వేసుకోవాలని తాపత్రయపడే ప్రతిలాకాయి లూకాయిగాడూ ఇట్టాంటి పెద్దమనుషుల్ని దూషించటమే పనిగా పెట్టుకని, లోకాన్ని మరమ్మత్తు చెయ్యటానికి పుట్టుకొచ్చామని కొంతమంది పని పోగుచేసి గొడవ చెయ్యటం మామూలులైపోయింది కష్ట నిలువచెయ్యని కడుగ్గాయి ఈ గోత్రంలో చేరి ఘరానా జనాభాన్ని కడబిడ చేస్తున్నాడు, ఊళ్ళోని పిల్లకాయ జట్టంతా ఈమరమ్మత్తుగోత్రంలో చేరి చెడిపోవటం రెడ్డిగారికి సుంతరామూ యిష్టంలేదు తన హయాంలో యువకులిట్లా చేతికందకుండా చెడిపోతున్నందుకు చాల చింతిస్తున్నాయన పెట్టి పుట్టిన వాళ్లే భూమి పుట్రా యావత్తూ తెగ తేరగా తమక్కావాలంటారు వీరు కలిగిన మారాజులు హృదయపరివర్తనం కల్గి కరుణిస్తేగాని, ఈ అల్లరిమూక ఎంత గోల పెట్టి గొడవచేసినా, చివరికి సాధించేది శూన్యమని రెడ్డిగారి నమ్మకము ఈ మరమ్మత్తు గోత్రీకులేదో తన్వి తమ తలకెత్తుతారనీ, తమని పాతాళలోకంలోనుంచి నాగలూ కానికి ఒక్కపాటున ఉద్ధరించి ఊరేగిస్తారనీ - వెయ్యాకళ్ళు పెట్టుకుని ఊళ్లో అలగాజనం ఉన్విర్భూరుతుండటం రెడ్డిగారికి అత్యంతగానే ఉంది మా బీజనానికి తను సర్వేసర్వస్వమూ మర్దుతూ ఉన్నా వాళ్ళు మరమ్మత్తు మతంవైపే మొగ్గటం రెడ్డిగారికి ఎదురు కొన్నమొదట కుంటి సాయంగా ఏమీ పాలుపోకుండా ఉంది

అసలు - తరతరాలనుండీ మంచి దైవభక్తీ, పాపభీతి వున్న కుటుంబమని ప్రతీతి ఆయన తాతగారు ఊళ్ళో సీతారాముల కోవెల కట్టించి మడులూ, మాన్యాలూ యీనాముల క్రింద రాసిచ్చిపోయాడు చచ్చి స్వర్గాన ఏం చేస్తున్నాడో గాని-ఆతాత గారి ఆశయాన్ని ఆత్మరాలా పాటిస్తున్నాడు రెడ్డి తనూ ఒక భజనమందిరం కట్టించి యిచ్చాడు. ఐతే, విధిలేక ప్రస్తుతం దాన్ని ధాన్యం నిలవచేసే గోదాముగా మార్చివాడనుకోండి! సుమారాధనలనీ - సంతర్పణలనీ, అభిషేకాలనీ - అర్చనలనీ ఇప్పటికి ఏ కొదువలేకుండా సీతారాములకు జరిపిస్తున్నాడు పొలం వారీ ఆదా చేసిన ఉమ్మడిపామ్మూ, ఊళ్లో వసూలయిన చందాలూ ఇన్నీ పోగుచేసి చేయి రెడ్డి ఆయన సరదా అట్టాంటిది మరి, లతో కడుపులోని జతకాన్ని చల్లారదనీ

స్కెచ్: అపగ్రహాలు

స్తున్నాడనుకోండి! ఆమాత్రం నడుం యీ కాంగ్రెసంటూ వచ్చి అవీ ఇవుడు కట్టుకొని నిరవాకం చేసే సత్తా నాశనమైపోయి కాల పరిస్థితిని గమనించి రెడ్డికూడా' ప్రభుత్వ దత్తమైన ఉత్తరు బిరుదాన్ని వదిలేసి, జాతీయ మతం పుచ్చుకొని తనదేశ సేవానిరతిని రాజనీతిని వ్యక్తం చేసినాడు పరిస్థితులను నిక్కచ్చిగా విడమర్చి వివరించుకుని వాటికి అనుగుణంగా తన ఆశయాలను దిద్దుకునే పెద్దమనిషేగాని,వాళ్లకు వీళ్లకుమల్లే అవకాశవాది కాడాయన ప్రపంచగమనాన్ని అర్థం చేసికోలేని అమాయకులూ,అభాగ్యులూ పరిణామం పసుగుని అందుకోలేక వెనకబడిపోతారు ముందువెళ్లేవాళ్లని చూచి మెచ్చుకోలేరు రెడ్డిగారు ప్రదర్శించిన దూరదృష్టినీ, అంతర్ముఖత్వాన్ని ప్రశంసిస్తూ అనన్యప్రచారంగల ఒక ఆంధ్ర దినపత్రిక రాసిన సంపాదకీయం రెడ్డిగారి రాజకీయ జీవితానికి నాంది పడింది ప్లేటు మార్చుదనీ, రంగు ఫిరాయింపనీ, తెరచాప బాపతినీ, ఏ యెండకాగాడుగనీ, ఇంకా ఏమో అని మరమ్మత్తు కులం వాళ్లు గొంతు చించుకొని గోలచేస్తే నట్టుకు ఎవడికి లెఖ్ఖ!

అందరికీ అందుబాటులో ఉన్న పోరంబోకు భూముల్ని పట్టాకిందికి ఇప్పిస్తానని మాలమాదిగలు, చిన్న చిన్న కైతలనుండీ అంతో యింతో వసూలు చేసిన విషయాన్ని మేము కాదనటం లేదు చల్లగా చదివింపులు చేయించుకున్న యీ డబ్బుని రెడ్డి స్వాహా చేసినాడని ఆయనంటే సరిపడని వాజమ్ములు వాగుతారుగాని రామ రామా - ఆయన అట్టాంటి కక్కుర్తి పనికి ఒడిగట్టే మా రాజు కాడు శాలం ఖర్చం కలిసి రాకపోతే ఆయన మటుకేంచేస్తాడూ? ఐతే కోర్టు కచ్చేరీల ఖర్చు లెవడిచ్చుకుంటాడు? తంతి తపాలా ఫీజులూ ఆయన్నే అచ్చుకో మంటారా? పట్నం రానూ పోనూ ప్రయాణం, పాటా ఖర్చులూ బత్తాలూ అంచనావేసుకోరా? ఏ, ఇవ్వన్నీ ఆయన యింటి కొచ్చేవా? వాకిలికొచ్చేవా? అంతరార్థం తెలీక పైపై గిసిల్లపై వ్యాఖ్యానాలు విసిరే విమర్శకమన్యులపోలా పొంధికాలేని రాతలు చదివి చెడిపోయిన గొర్రెదాటు ప్రజల అభిప్రాయాలకు ఏపాటి విలువ కట్టాలో రెడ్డిగారికి బాగా తెలుసు ప్రజలు డబ్బుతిన్నాడని బజారు గోడలనిండా పచ్చి - శుద్ధ అబద్ధాలు రాయటం మరమ్మత్తు పెద్దలు మానుకుంటారా?

లేకపోతే, ఒట్టిపుణ్యానికే రెడ్డి దండగసారా జేయించినాడని కేసులు పెడతారూ, యీమరమ్మత్తు మహనీయులు! ఆమేజస్ట్రేటుగారికి మాత్రం రెడ్డిగారి లోకసేవాపరతా, ఉదారబుద్ధీ తెలీదేమిటి? కాంగ్రెసుపెద్దలు సారాయి చేయిస్తారవటం ఒట్టికల్పన, కల్లఅని కేసు కొట్టేసేసరికి తోకిముడుచుకోవలసి వచ్చిందీ అల్లరిగుంపు పోనీ, అక్కడితో అగుతారా? ఎందుకాగుతారూ? రెండోకంటికి తెలీకుండా నాల్గో ఐదో పచ్చనోట్లు స్వీకరించి రెడ్డిమీదికేసు తోసివేసినాడని పుకార్లు బుట్టించి, బంగారంలాంటి మేస్ట్రీటుగారిని సైతం బరిమీదికీడుస్తారు యీ మరమ్మత్తు మనుష్యులు. అవునయ్యా, మేస్ట్రీటు గారికీ, రెడ్డిగారికీ ఎన్నో లావాదేవీలుంటాయి ఏదో అవసరంఉండి ఆయన పుచ్చుకుంటే, తిరిగి యిచ్చివేసినసంగతి వీళ్ళకెలాదెలుస్తుందీ? అది లంచం ఎలా అవుతుందీ? కూతురుపెళ్ళికో, కొడుకు ఉపనయనానికో, విశేషించి బ్రాహ్మణుడు యిబ్బందిపడుతున్నాడని, మేస్ట్రీటు గారికి దానంకింద ఇచ్చివుండవచ్చు రెడ్డిగారి యిట్టి విశాల హృదయాన్ని కొలవటానికి మామదారి మరమ్మత్తు మూకా కొలతబద్ధే? మాజీఆహారమంత్రి గారికి బ్లాక్‌మార్కెట్టుకోసం వచ్చి, రాజీనామా యిచ్చివాడని పచ్చిఅబద్ధాలు ప్రచారంచేసిన ప్రబుద్ధులకు ఇట్టాంటివి అలవాటేలెండి!

ఆయన అడ్డమైనవాణ్ణీ బతిమాలుకొని బలవంతాన ఒప్పించి హరిజనులకు చెన్నకేశవ దేవాలయ ప్రవేశం ఇప్పిస్తే యీ మరమ్మత్తు మతం వాళ్ళు రెడ్డిగారికి వచ్చిన పేరు ప్రఖ్యాతులను మాచి వోర్వలేక-"రెడ్డి ఉత్త చచ్చు పుచ్చు సంస్కారాలు చేస్తున్నాడనీ కడుపూ, కాలూ నిండని కార్యక్రమాలు జరుపుకున్నాడనీ, కూటికీ గుడ్డకీ మొగంవాచిన కూలీ జనాభాకి వెయ్యి పెరుమాళ్ళ దర్శనం కొట్టబెట్టకాయా దక్షిణా దండగనీ, కళగోప ప్రసాదాలతో కడుపులోని జఠరాగ్ని చల్లారదనీ

దేవుడనే నిపా యెక్కించి అసలు మనుష్యులకి మసిపూసి అమాయకుల్ని మభ్యపెడుతున్నాడని విపరీత ప్రచారం చేస్తారా యీ చార్వాకులు ఏదో కలుపుగోలుతనం గలవాడు గాబట్టి రెడ్డ ఈనాస్తికులగోదాలో దిగడమే దుకని పట్టించుకోవటంలేదు అవును, చూచే వాడికేం తెలుస్తుందీ కావడిబరువు? తిని, తీరికగా గట్టుకూచుని ధర్మపన్నాలు వల్లించి నడిమంత్రాపు పనులు నెరవేసుతాయా? ఏది అమాత్రం ప్రేయుఒలకబోసేవాళ్ళూ ఉద్ధరించరాదూ, ముందు కొచ్చి అమ్మ పెట్టదు, అడుక్కోనీ తినవద్దు పాపం, పదారణాల దేశభక్తుణ్ణి పట్టుకొని దగాకోరని టాంటాం చెయ్యటం ధర్మమేనటారూ?

ఊళ్ళో - మాలమాదిగలు తగిన వరవు లేక నీటి యెద్దడి మూలంగా ఇబ్బంది పడుతూంటే, సర్కారుతో సంప్రదించి, చెప్పులజోళ్ళిగట్టు తిరిగి, గ్రాంటులు తెప్పించి ఊరి వెలుపల వాళ్ళకోసం నుయ్యి తవ్వించటానికి సర్వసన్నాహాలూ పూర్తిచేసినారు రెడ్డిగారు గౌరవనీయులైన కల్లుమంత్రిగారు ఇటీవలనే దానికి శంకుస్థాపన చేస్తూ, అప్రయత్నానికి కారకులైన రెడ్డిగారి హరిజనసేవాభిలాషనూ, దేశభక్తినీ ప్రశంసిస్తూ "ఇట్టి మహామహులు ఊరికొక్కరుంటేచాలు, రామరాజ్యం పాపన యిట్టే జరిగిపోతుం"దని సెలవిచ్చినారు ఐతే, మరమ్మత్తు పెద్దలకి యిట్టాంటి సమయాల్లో నిద్దర ఒస్తుందీ? "రాజకీయ బాధితుడిపేర - హరిజనులు సాగుచేసుకొంటున్న జమీలను దౌర్జన్యంగా రెడ్డి లాక్కున్నాడనీ, ప్రజలను నిలువుదోపిడీ చేస్తున్నాడనీ, సిగ్గు సిగ్గు అనీ మీటింగులో గొడవ చెయ్యటం మంచిదేనా? అసలైన ప్రజాసేవకునిగూర్చి అర్థంలేని యిట్టి ప్రశ్నలువేసి అల్లరిచెయ్యటం సభా సంప్రదాయాలు పాటించటమేనంటారా? ఐతే, శాంతి రక్షకథటులు పటాలం వాళ్లు, శాంతంగా చేయిదేసుకోవటంవల్ల - పొరబాటునే వెళ్ళి లాఠీలను తీకొని గాయపడటం మినహాయించి - ప్రశాంతంగానే సమావేశం సమాప్తమయిందిలెండి!

అంతటితో విరమించుకోక మరమ్మత్తుశాఖవాళ్ళు - హరిజనవాడలో యింకో సభచేసి - "ఒచ్చే పంచాయితీ ఓట్లు జాతరకే యీ నాటకమంతా రెడ్డి ఆడుతున్నాడనీ, కావలిస్తే నోట్లు పాతర తీసి ఓట్లు సంపాదించాలని ఎత్తులువేస్తున్నారని, మేకతోలు కప్పిన యీ ప్రజాద్రోహిజిత్తులు సాగనీరాదనీ ఇంకా ఏవో అనుకోరాని అభాండాలు కల్పించి రెడ్డిగారిపై దుమ్మెత్తిపొయ్యటంలో నీతీ నిజాయితీ ఉందంటారా? ఆయనేం పదవులూ బిరుదులూకోసం పరిగెత్తేవాడా? సమీరా ఒద్దంటున్నా, పట్టు బలవంతాన ఎన్నికల బోర్డువారు నియమిస్తే ఆయనమట్టుకేం చేస్తాడు దేశనాయకుల ఆదేశాన్నీ, నిర్ణయాన్నీ తోసివెయ్యటం క్రమశిక్షణకు విరుద్ధమని గుర్తించవలసివస్తుంది. ఇంతకూ - పిలిచి పీటవేసి, పిల్లనిస్తామంటే ఒద్దని దులుపుకుపోయే స్వభావము ఆయనలోలేదు దేవుడు మేలు చేసి, ఒకవేళ ఎన్నికల్లో నిలబడితే ఆయన గెలవటం ఖాయమనే అందరి అభిప్రాయం.

అందరి అభిప్రాయం ఖాతరు చేయకపోతే, ఏమనుకుని పోతారో అని, అంతా 'నిలబడు' నిలబడు, అంటే, బాగుండదని ఎన్నికలలో నించున్నారయ్యా! ఎన్నికలముందు,కర్రకాకుంటే ఊళ్ళో ఆకాశరామన్న అర్జీలు అయిదారు పుంజీలు వెళ్లాయో, లేదో, తనమీద నిషా వేస్తాడా కలక్టరు? అగ్గరాత్రి అర్జంటుగా కావాలంటే, పోనీకదా పాపం, అని జాలిపడి, గడ్డిమేటుకింద పాతరతీయిరుచి, 'తన చేతిలోపుపాళ్ళుకెదా' అని ఇంత ధాన్యం కొలిచి యిస్తే, అది మరమ్మత్తు గోత్రీకులకు దొంగ మార్కట్టయిందా? చాటున వుండి, వద్దు మొర్రో అన్నా కర్రెత్తుదేత పట్టిస్తారూ? లేచిన వేళ మంచిగా కనకసరిపోయింది తను అక్కడ లేడు కనక, సరిపోయింది. వచ్చిన కీడు పెద్ద పాలేయమీద కొట్టుకు పోయింది

దేశంలో ఏంజరిగినా,అదంతా రెడ్డిగారిమీదకువచ్చి పడడం కాలవిపరీతమే అవాలి లేకపోతే, కలక్టరు బదిలీకి, తనకూ సంబంధమేమిటి? ఎక్కడైనా ఉద్యోగస్థులు బదిలీ కాకుండా, ఒకచోట ఎల్లకాలమాకూర్చుంటారటండీ! మీ వెర్రికాని!

సమీక్షార్థం పంపే పుస్తకాలు

సమీక్షకోసం పంపే పుస్తకాలు రెండేసి ప్రతులు పంపించాలి అలా కాకుండా ఒకే ఒక ప్రతి పంపితే సమీక్ష అవడం దుస్తరం

—సంపాదకులు "విశాలాంధ్ర"

★ మన చిత్రాల తీరు తెన్నులు

ప్రజల అభిరుచికి తగిన చిత్రాలు

నిర్మాతల దృష్టి మారాలి

ఒక కావ్యాన్ని, అందులోని విషయాన్ని వదలి, దానిని రచించిన కవి ప్రశస్తినిబట్టి ఆదరిస్తామంటే నవ్వు వస్తుంది అయితే, కవికి ప్రాధాన్యత లేదని ఎవరూ అనడంలేదు. ఒక చలన చిత్రంలో నర్గిస్, మధుబాలలు నటించారనో, భానుమతి, అంజలి, జానకీల్వరావులు అభినయించారనో ఎగబడడం వాంఛించదగినది కాదు కొంతకాలం క్రితం చలన చిత్రాలలో 'స్టార్ వాల్యూ' ప్రజలను ఆకర్షించేది. కేవలం తారల మోజులో కొట్టుకుపోతూ, ప్రేక్షకులు నిర్మాతలకు డబ్బు చేసిపెట్టినకోజులు లేవా అంటే వున్నాయి కాని, రాను రాను ప్రేక్షకులలో ఈమోజు సన్నగిల్లుతున్నది

విధినిపోయే సాధారణ ప్రేక్షకుడు ఒక చిత్రం ఊళ్ళోకి రాగానే, ఎవరు నటించారనే ప్రశ్నకంటె, కథ ఏమిటని అడుగుతున్నాడు, లేదా తన అభిమాన తార చక్కగా నటించలేక పోవడానికి కారణం కథ బిగి బాగులేక పోవడమే నని సమాధాన పరుచుకుంటున్నాడు. చిత్రం చూసి వచ్చి దారిలో కథాగమనాన్ని చర్చించుకుంటూ ప్రేక్షకులు ఇళ్ళకు వెడుతున్నారు. నిజంగా ఈ పరిణామం ప్రేక్షకులలో కలగడం శుభసూచకమే. ప్రేక్షకుని దృష్టిలో కలుగుతున్న ఈ మార్పును గమనించిన నిర్మాతలంటే, మనకు సినిమాల పేరిట అసహజ కథలు దిగుమతికావు. ప్రజల అభిరుచుల మారక తారల మోజు ఎప్పటికయినా పుండిపోతే, చిక్కేమీ లేదు కనకర్హం తురిసి ఇక కొలియుకపోను ఇందుకు న్యాయంగా ఆలోచిస్తే నిర్మాతలు గాథరాపడ నక్కరలేదు, సరికదా, ఈ చిల్లతుణాన్ని ఆహ్వానించవచ్చును పేరు మోసిన తారలకు వృథాగా పెద్ద మొత్తాలు సమర్పించనక్కరలేదు, కొత్తతారలకు ప్రవేశం కల్పించవచ్చును.

వెండి తెరపై ఎంతసేపూ కనబడుతున్న పాత మొహాలకు బదులు ప్రేక్షకులు కొత్త వారిని చూడగచ్చును కాని నిర్మాతలు ఏమీ పట్టించుకోక పాత పేరుతో కొట్టుకుపోతున్నారు. ఎంత తక్కువ వ్యయంతో, క్రమంతో, వ్యవధిలో ఎంత హెచ్చులాభంగడించాలనే దృష్టి పరిశ్రమకు హానికరం ప్రజలు, విజ్ఞానం, నైతిక విలువలమాట అటుంచి, పోనీ వినోదం కోసమే ఫిల్మలను తీస్తున్నారనే అనుకుందాము, పాశ్చాత్య దేశాలలో ప్రజలకంటె మన దేశం వారికి జీవితం గడవటం కష్టతరం, అందుకుగాను హెచ్చు క్రమ పదవలని వస్తుంది. అయితే ఇలాంటి వారు కోరే 'రిలీఫ్' మనచిత్రాలలో కిలుగుతున్నదా అనేదే ప్రశ్న. పగలల్లా కష్టపడి కాస్త మనస్సును మళ్లిద్దామని, ఉపశాంతి కోసం సినిమామందిరానికి, మన ప్రేక్షకుడు వస్తున్నాడనే అందాము అతనికి తెరమీద కనిపించేదేమిటి? సమాజంగా భారతీయులకు సంగీతమంటే ప్రీతి, నృత్యాలంటే చెవి కోసుకుంటారు. ఈ అభిమానాన్ని పురస్కరించుకుని, మన నిర్మాతలు సంగీత, నృత్యాల పేరిట అర్థంలేని పాటలు, నగ్నంగా రొమ్ములను కదలిస్తూ చేతులను కాళ్ళను ఆడించే తైతక్కలను చిత్రాలలో చూపుతున్నారు మనకు సంప్రదాయ సిద్ధమైన, మణిపూర్, కథాకళి, భరతనాట్యాదులు వుండనేవున్నవి. ప్రేమ, క్రోధం, భయం, ప్రణయం మొదలుగాగల ఉదాత్త భావాలను కళ్ళకికట్టించే సాట్యం మనకు లేకపోలేదు ఒకచిత్రం రసదృష్టితో తరచి చూసుకోక, వ్యాపార దృష్టితోనే రచించుకుని కథకుణ్ణి కోయడాయె. స్టార్ వాల్యూ వున్న తారలకు బుక్ చేసుకొని, వారిని మనసులో పెట్టుకుని, అందుకు తగిన కథను సిద్ధంచేసుకుంటారు కథకోసం కథకుడు కాదు, తారలకోసమే కథ ఏతారకు సూచ్చు ప్రాధాన్యమివ్వాలో కథలో ఇతివృత్తంబట్టి కాక, తారల ప్రాధాన్యతనుబట్టి కథ పెయగుతుంది, లేదా తగ్గుతుంది కథకుడు చేసే పనల్లా ఎముకలపోగువంటి కథను తయారుచేయడమే ఇందులో కథకారుల వార్లు జోక్యం కల్పించుకుని, అనేక మార్పులను చేస్తూవస్తారు, ముందనుకున్న కథ ఒకటయితే, తయారయినది యింకొకటి ఈవిధంగా ఇతివృత్తం దెబ్బతింటున్నది నిర్మాతదృష్టి ఎప్పుడూ బాక్సాఫీసు మీదనే లగ్నమై వుంటున్నది ఇతరీ అసలు బాక్సాఫీసనే పేరిట జరిగే దేమిటి? అనేక భావాలవారు, వివిధ తెగలవారు చిత్రాలనుచూడవస్తున్నారు. కనుక వీరందరిని సమ్మోహపరిచే సాధారణ "జిలుగులు" ఏవేవోవుండాలి అని నిర్మాతలదృష్టిలో ఏమిటంటే, కత్తియుద్ధాలు, సుర్రపుస్వారీలు, హత్యలు, అసభ్యత్యాలు, తేలికపాటువు. ఇవి ప్రేక్షకులకు వెగటు కలిగిస్తున్నవని నిర్మాతలింకా గుర్తిస్తున్నట్లు కనబడదు

లలితకళలు వినూత్న పద్ధతులలో సమన్వయింపబడుతూ, కొత్తరూపంలో సాధించేది చలనచిత్రం, ప్రజలదీవితానికి సన్నిహితంగావుటూ, ప్రజాభిరుచులనుబట్టి మారుతూ, మారుస్తూ వాస్తవికతను చిత్రించినప్పుడు ఆదరణ కాబట్టి నంత లభిస్తుంది

నేడు నిజంగా భారతీయ పరిశ్రమ క్షీణించి పోతున్నది సంవత్సరానికి సగటున 250 చిత్రాలు తీసిన మనదేశం నేడు 48 చిత్రాలకు దిగజారిపోయింది స్వతంత్రించి పరిశ్రమలో బయలు దేరిన నిర్మాతలలో కొందరు తుడిచి పెట్టుకుపోయారు, మరి కొందరి చిత్రాలు పెట్టుకు మీదకు వెళ్ళి నిలచి పోయాయి ఇది వరకు నూటికి 60 శాతాన లాభాలు పంచుకున్న వాటాదారులు ఈ నాడు చిత్రాలపై మదుపు పెట్టడానికి ముందుకు రావడం లేదు

ఒక చిత్రం దెబ్బతిన్నదంటే దానికి హేతువులను అన్వేషించాలి ప్రజాదరణ సన్నగిల్లుతున్నదంటే, దానికి ఉన్న లోపాలను సరిదిద్దుకుని, చిత్రాలలోని సంఘటనలపై సాధారణ ప్రేక్షకుడు ఎట్టి వైఖరిని చూపిస్తున్నాడనేది తెలుసుకోవాలి, మారుతున్న ప్రజాభిరుచులకు సరిపోయే చిత్రనిర్మాణాలకు పూనుకోవాలి ఇందుకు దర్శకులు, నిర్మాతలు, నటులు, చిత్రం ప్రదర్శించేటపుడు ఆఖరి తరగతిలో కూర్చున్న ప్రేక్షకుని మనోభావాలెలా వున్నాయో గమనించాలి. —"స్వాతి"

చిత్ర సమీక్ష

సింగారి

నిరుద్యోగి పరుశురామయ్యకు బతుకు తెరువులేదు భార్య చనిపోతుంది. ఎక్కడపా, దిగడపా, ఎన్నిచోట్లు తిరిగినా వుద్యోగం దొరకదు. కాని బ్యాంకుదోపిడీ సమయంలో ఆ ప్రాంతంలో కనపడినందున అరెస్టు జేసి ఏడేళ్ల శిక్షవేస్తారు కూతురు రంగమ్మ ఆడుకుంటూ కాపురక్రింద పడుతుంది. సాహుకారు యింట్లో సమారాధనకు డబ్బిస్తున్న తండ్రికి ఏదైనా పరిశ్రమపెట్టి వీడలకు పని కల్పించాలనే కోడుకు శివం కూడా మధ్యవివాదం వస్తుంది ఎంత చెప్పినా వినని తండ్రితో విసుకెత్తి కొడుకు విదేశాలకు పోతాడు వృద్ధుని కారుక్రింద పడిన రంగమ్మను తెచ్చి, గర్భశోకంతోవున్న ఆయన సోదరి ఆతడూ పెంచుతారు రంగమ్మ పద్మిని పేరుతో శ్రీమంతు నింట పెరుగుతూ వుంటుంది

పద్మినితో పాటు కాలేజీలో చదువుకొంటున్న స్నేహితురాలు చెల్లమ్ కాలేజీ వార్షికోత్సవంలో చక్కగా నృత్యం చేస్తుంది. ఆమె నేర్పు చూసి నాట్యమండలి యజమాని నిత్యానందం ఆమెను తన ట్రూప్‌లో చేర్చుకుంటాడు చెల్లమ్‌ను 'సింగారిగా' నామకరణం చేసి ఉత్తరదేశ టూర్ పోతారు ఈలోగా చెల్లమ్ కాలేజీ హాస్టలునుంచి లేచిపోయిందని తెలిసికొన్న తలిదండ్రులు ఆమెను వెతుక్కుంటూ మద్రాసు వస్తారు.

విదేశాలనుంచి శివం తిరిగి వస్తాడు నాట్యమండలి మద్రాసుకు చేరుకుంటుంది. సినిమాలలో మామూలుగా వచ్చే ముక్కోణపు ప్రేమగాథలు, కలతలు క్లయిమాక్సుకు వస్తాయి జైలు నుండి విడుదలై వచ్చిన పరశురామయ్య, కూతురిని వెతుక్కుంటూ వచ్చిన అన్నదమ్ములనీ, పద్మినీ సింగారిలు అక్కచెల్లెండ్రనీ నిరూపణతో కథ సుఖాంతంగా ముగుస్తుంది

కథ సాఫీగా నడుస్తూ, ప్రేక్షకులలో ముందేమి జరుగుతుందనే ఆసక్తి, ఉత్సుకత కలిగించుతూంది క్లైమాక్సు వచ్చి కథ పూర్వోత్తరాలన్నీ తెలిసిపోతున్న సమయంలో నిత్యానందం విలెన్‌ల మధ్య దెబ్బలాట చూపించడం అనవసరం లలిత - పద్మిని వగైరాచేసే కరకరకాలవృత్యాలతో చిత్రం వినోదం చేకూర్చుతూంది

ఉచ్చారణలో తమిళయాస చాలా చోట్ల వచ్చింది సంభాషణలలో తెలుగు నుడికారం లోపించడం యీ ఫిల్మకు ముఖ్యలోటు తమిళ చిత్రాన్ని తెలుగులో డబ్బింగు చేయడంలో వచ్చిన చిక్కుకావచ్చు మచ్చుకు ఒక చోట 'తలవిధి' అనిపించారు విధివ్రాత, నుదుటిరాత అనడంలో తెలుగుదనం వుందిగాని 'తలవిధి' అనే వాడుకలేదు.

ఫొటోగ్రాఫీ, సౌండ్ రికార్డింగ్ ఫిల్మలో అత్యధికభాగం సెట్టింగులు మరు తీసిందేగాని, బయటి ప్రపంచాన్ని ఎక్కువగా చిత్రించలేదు

— చంద్రం

గ్రంథసంచయం

ప్రజా విజయం (నాటకం)

రచన నవకుమార్

ప్రతులకు

పీపుల్స్ బుక్‌హౌస్, కాలేజిరోడ్డు, గుడివాడ

వెల రూ॥ పాయిన్నర

ఇది ఆరు దృశ్యాల గద్య, గేయ నాటకం కథానాయకుడు చంద్రం, ప్రతినాయకుడు కనకారావు, జమీందారు ప్రతాపరావు, అతని చెల్లెలు సుశీల, సుశీలను కనకారావు ప్రేమిస్తాడు, సుశీల చంద్రాన్ని ప్రేమిస్తుంది, చంద్రం ప్రజానాయకుడు. జమీందారు, కనకారావుల అత్యాచారాలకు సుశీల చంద్రం, శాశి, రాముడు అనే వారు ఎదిరిస్తారు. సుశీలను గదిలో తాళంవేసి బంధించిన ప్రతిఫలంగా ఇనస్పెక్టర్, ప్రతాపరావు, కనకారావు జోగులను నిర్బంధిస్తాడు, సూక్ష్మంగా నాటక కథ ఇది.

కథ సహజమైన వాతావరణములో పెరిగినట్లు కనిపించదు. పజకుబడి కలిగిన జమీందారు అంత తేలికగా అరెస్టు అవుతాడని, పాఠకుడు నమ్మలేడు. ఇంతకీ శాశి, వెంకన్న ఇళ్ళను వేలం వేయించి, గ్రామాలలోని స్త్రీలను చెరచి అత్యాచారాలను చేసేవారిపై ప్రజలు తీసుకున్న ప్రతిచర్య ఎట్టిది? జమీందారుల కనుసన్నలలో మెలగే దుష్టితి అధికారవర్గానికింకా పోలేదు ఇన స్పెక్టరు జమీందారును అరెస్టుచేయడం ఆదర్శపూరిత పాత్రీకరణమాత్రమే; కాని వాస్తవిక దృక్పథం కాదు.

చెల్లెలు సుశీలను బంధించిన కారణాన అరెస్టు కావడం చెప్పుకోదగిన ప్రజాసమస్యకాదు, అతనిని బంధించిన ఇనస్పెక్టరు చర్య ప్రజలకు గర్వకారణమ తక్కన్నకాదు. ప్రస్తుత పరిపాలనా యంత్రం ప్రజల సమస్యలతో సహకరించదు.

నాటకానికి కథా నిర్వహణ,సంభాషణా వైచిత్రి, పాత్రీకరణము ప్రధానాంగాలు కథ సహజంగా వున్నప్పుడే చక్కని వాతావరణం అమరుతుంది ఈవాతావరణంలోనే పాత్రలు పెరిగి పెద్దవాలి సన్నివేశం బలంగా వుంటేతప్ప వాస్తవిక సంభాషణలను పాత్రలు పలుకలేవు లేదా పాత్రల సంభాషణలలోనుంచి సన్నివేశం సృష్టింపబడాలి ఇందులో అక్కడక్కడ సంభాషణలు మధురం, కాని కొన్నిచోట్ల పాత్రలు రచయిత తెరదించేవరకుఊరికేమాట్లాడుకుపోతాయి. ఉదాహరణగా 2 వ దృశ్యంలో "పాదరసంలాంటి వస్తువులై వుంటాయి." ఇత్యాది సంభాషణలు అభిరుచిని కలిగించవు అమెరికాపై జోగులు అనేపాత్ర హాస్యగోరణిని విమర్శిస్తుంది. జోగులు డాలరుదాసుడని పాత్రల పరిచయ వాక్యాలతో చెప్పబడింది కాని అతని ప్రవర్తనలవలన అది విదితం కాదు. ఈనాడు యువకులనేకులు విద్యనభ్యసించడానికై అమెరికా వెళ్ళడం పరిపాటి అప్పుడే అమెరికానుంచి వచ్చిన ఒక యువకుని మనస్తత్వం చిత్రిస్తూ అమెరికను నాగరికతను దుయ్యబట్టుకుంటే, రచయిత లక్ష్యం సాధింపబడేది నాటకకర్త అనేక ఆశయాలు గల యువకుడు, మున్ముందు యింకా మంచినాటకాలను రచిస్తారని ఆశ.

—— అవసరాల

ఇండియన్ లిటరేచర్

(ఆంగ్ల సంచిక)

ఆధునిక భారతీయ భాషలే గతిని పురోగమిస్తున్నవో అవగాహన చేసుకొనవలెనంటే వివిధభాషల పరిచయంవున్న వారికి కాని వలనుపడదు, ఈ సంచిక ఆ కొరతను తీరుస్తున్నది పలుభాషల నుండి కథలను, వ్యాసాలను, గేయాలను ఆంగ్లంలోనికి అనువదింపచేసి పరిశీలకుందించే ఇట్టి సాహిత్య సంపుటి ఎంతో అవసరం ఏడు అభ్యుదయ సాహిత్యమనే శీర్షికతో, చర్చ కుద్దేశింపబడిన రామవిలాస్ శర్మగారి వ్యాసం ఆలోచనలను రేపుతున్నది ప్రఖ్యాత నవలా రచయిత హార్డీ ఫాస్టుగీతం, అహమ్మద్ ఫైజ్ పద్యాలు, సంచికకు ముఖ్యాల ముగ్గులవంటివి క